# ఊబి



[ఇది గుర్రప్పు పందాలకు సంబంధించిన కథ; అవసరమై రేస్ భాషాప్రయోగం జరిగింది; ఆ యా పారిభాషికపదాల వివరణను ఫుట్‌నోట్స్‌లో చూడవొచ్చు.]

శుక్రవారం రాత్రి యెనిమిదింటికల్లా త్రిమూర్తులు-పింగూ, ప్రసాద్, వెంకటేశ్వరరావులు మా ఇంటికి వాడికి బయలుదేరిన నాయకుల్లాగు వచ్చిపడటం నాకు ఆశ్చర్యం కలిగించింది. సాధారణంగా ఆదివారం ఉదయమే ఆనాటి రేసుల్లో పరిగెత్తే గుర్రాలు. జాకీలు.[1] డ్రా నెంబర్లూ[2] తీసుకొని రావటం పన్నెండింటిదాకా ఏ గుర్రం గెలుస్తుందో ఇక్కడి మీటింగులో చెప్పుకోవటం, తీరా రేసులో వేరొక గుర్రం గెలవటం, దాంతో ఉసులు కాలి, మొహాలు వెళ్ళాడేసుకొని పీరవంగా కొంపలుజేరి, ఒళ్ళు నెప్పులు సర్దుకోక గాఢ నిద్ర పీడలో తలదాచుకోవటం పరిస్థితి. మరి అర్థాంతరంగా ఈ అర్ధరాత్రి యెమర్జెన్సీ మీటింగు యెందుకు పడిందో నాకు అర్థమవలేదు.

"ఏక్సెప్‌టెన్సెస్[3] వచ్చినయ్ సార్!" అన్నాడు పింగ్.

ఇది రేస్ మీటింగ్ అని తేలిపోగానే, ఈ కొలువు ఇప్పుడే ఇక్కడే జరుగుతే మా ఆవిడ చీపురు తీసుకుంటుందని భయపడి— మాట్లాడవద్దని వారికి సౌజ్ఞచేసి మెల్లిగా బయటపడ్డాను. అట్లా కాఫీ తాగి అసలు విషయాన్ని మధించేందుకు మురుక్కాలవ వంతెన మీదికి జేరాము.

---

1. జాకీ: రేసులో గుర్రంమీద ఎక్కే రౌతు.

2. డ్రా నెంబరు: రేసు ప్రారంభంలో ఏ గుర్రం ఏ స్థానంలో ఉంటుందో చెప్పే నెంబరు.

3. ఏక్సెప్‌టెన్స్: ఒకో గుర్రానికి, దాని పూర్వచరిత్రను అనుసరించి 'ఇంత' బరువుతో రేసులో పాల్గొనాలని నిర్ణయించబడుతుంది. ఆ బరువుకు సమ్మతించిన తరువాత, ఆ గుర్రాలు ఒప్పుదలను ఇచ్చినట్లు; దాన్ని 'ఏక్సెప్‌టెన్స్' అంటారు.

---

ధ ని కొం డ హ ను మం త రా వు

"ఇప్పుడిప్పుడే మన గుర్రాలు ఫ రం[4] పడుతున్నాయ్!" అన్నాడు వెంకటేశ్వరరావు.

"పంటర్స్[5] ఫారాలు దిగజారు న్నాయ్!" అన్నాడు ప్రసాద్.

"క్రితం వారం తిన్న దెబ్బకు ఎము లూ, గిముకలూ కదిలి పోయినయ్ కదా! ఈ సీజన్‌కు[6] మరి సులకు వెళ్ళకూడదనే నిర్ణయం ఏకగ్రీవంగా జరిగింది కదా! మ ఇప్పు డీ గొడవలన్నీ ఏమిటీ?" అన్నాను నేను.

"అన్నామనుకోండి. లాభాల సంగ ఎలావున్నా, పోయిం దన్నా రికవర్ చేసుకోవద్దా?" అన్నాడు సిం .

"కవర్‌కు లేనప్పుడు రికవర్ సంగ ఎందుకయ్యా? పోయిం దాంతో సరి అనుకోక ఇంకా సాగదీ యటం యెందుకంట?" అన్నాను.

"ఛాన్సుగా ఒకటి రెండు ఫ్లూక్‌లు తగులుతయ్యేమోనని ఆశ" అన్నాడు ప్రసాద్.

"భోజనం కూడా మానుకుని పిక్కి క్కి, దాచి, ఈ గుర్రా లకు పెట్టానుసార్!" అన్నాడు వెంకటేశ్వర వు.

"అవునయ్యా! నీ సంపాదనలో నీ తినేందుకూ, గుర్రా లకు పెట్టేందుక్కూడా యెక్కణ్ణుంచి వ ంది? అందుకని నీవు తినటం మాని ఆ గుర్రాలకు పెట్టావు—  సబబే!" అన్నాడు ప్రసాద్.

"డబ్బు పోయిందిగాక ఇంకా ఈ తరచటంవల్ల మరింత దుఃఖమూ, క్షోభా కలుగుతయ్. కనుక లు సంగతేదో తేల్చి పారేసి ఈ చలికి ఈ వొంటెనమీద గడ్డకట్ట ని చావకముందే— కొంపలుజేరి రగ్గులు కప్పుకొని వెచ్చగా  ుకోవటం మంచిది!" అన్నాను కా స్త చికాకుగా.

"ఏక్స్‌పెక్టెన్సెస్ మహా ఆశాజనకంగ ఉన్నాయ్ సార్! పెద్ద పెద్ద ఫీల్డ్స్.[8] ఒకో రేసులో 14-15 గు లు! మనం సంపా యించుకునేందుకు ఇదే మంచి తరుణం!"

సింగ్ చెప్పేదానికి అడ్డుపడి—" ంచితరుణం—మించి పోవును. ఆలసించిన ఆశాభంగం!" అన్నా వెంకటేశ్వరరావు.

"పంటర్స్ మళ్ళీ కా స్త ఫారం పడుతూన్నట్టున్నారే!" అన్నాను.

---

4. ఫారం: శిక్షణద్వారా గుర్రం సులో పాల్గొనేందుకు తయారవగా దాన్ని 'ఫారం'లో ఉన్న గు అంటారు.

5. పంటర్: రేసులు ఆడే వ్యక్తి.

6. సీజన్: ఏడాదికి కొన్ని నెలలవ కే రేసులు జరుగుతవి; ఎండలు మరీ తీవ్రంగా ఉంటే గుర్రాలు దెబ్బతింటవి కనుక, శీతలంగా ఉన్నప్పుడే రేసులు నడుస్తవి. ఆ కాలాన్ని 'రేసింగ్ సీజన్' అంటారు.

7. ఫ్లూక్: ఎవ్వరూ కాయని గుర్రం, రేసులో గెలుస్తుందని ఎవ్వరూ అనుకోనిది; ఇలాటి దానిమీద చే కొద్ది మొత్తానికి, అది గెలుస్తే అత్యధికంగా వొస్తుంది.

"ఇంకో లేదుసార్.... రేసులకు వెళ్ళటం ఇదే చివరిసారి అని నిశ్చయించుకున్నాం!" అన్నాడు ప్రసాద్.

"క్రితం ఆదివారమే చివరిసారి అని నిర్ణయించుకున్నాం. దాలిగుంటలో కుక్కల్లాగు శుక్రవారంనాటికే మీ నిశ్చయం నీరుకారి పోయిందన్నమాట! మీ వ్యవహారం మీరు చూసుకోండి. నేను మాత్రం రాను" అన్నాను.

ముగ్గురూ కాస్సేపు మౌనం వహించారు.

"పురజనుల కోరికమీద ఈసారికి మాత్రం మీరు రండి—" అన్నాడు సింగు.

"పురజనుల డబ్బుమీద ఆడుతున్నామా! నేను రానంటే రాను!" అన్నాను, నిశ్చయం ధ్వనించే కంఠస్వరంతో.

"మీతో ఒక సహాయం కావాలి!"

నిజానికి వీళ్ళనే ఏక్స్‌పెక్టెన్సెస్ నేను మధ్యాహ్నమే చూశాను. నాకు తెలిసిన ట్రైనర్[9] తాలూకు గుర్రాలు నాలుగు పరుగెత్తుతూ ఉన్నవి. ఛాన్సుగానే ఉన్నదనుకున్నాను-అంతలోనే మళ్ళీ మనస్సు అటు పీకుతూన్నందుకు నన్ను నేనే దూషించుకున్నాను. ఆ కాగితాన్ని ముక్కలు ముక్కలుగా చింపి పారేశాను. అయితే మాత్రమేం-అది నా కళ్ళముందు పెద్ద పెద్ద టైపుల్లో ప్రింటుచేసిన పోస్టర్‌వలె కళ్ళ ముందు వేళ్ళాడుతూ, మెదడులో మెరుపులు మెరిపిస్తూనే ఉన్నది. వ్యసనం అంటేనే ఇంత!

వీళ్లు కోరే సహాయం ఏమిటో కూడా నాకు తెలుసు. ఆ ట్రైనర్ దగ్గరికి వెళ్ళి ఇన్‌ఫర్‌మేషన్[10] తెమ్మంటారు. ఇదివరకు తెచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ తాలూకూ గెలవవలసిన గుర్రాలు బోర్డులో[11] కూడా లేనందువల్లనే కదా చేతులూ, మూతులూ కూడా కాలినవి, నాకు భయమంది.

---

8. ఫీల్డ్: పాల్గొనే గుర్రాల సంఖ్యనుబట్టి 'పెద్ద' 'చిన్న' నిర్ణయం ఉంటుంది. ఎక్కువ గుర్రాలు రేసులో పాల్గొంటే, ఏ గుర్రంమీద కాచినా ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుంది; అందు లోనూ ఎవ్వరూ ముట్టనిదాన్ని పట్టుకోగలుగుతే జాదరి పంట పండినట్లే.

9. ట్రైనర్: అశ్వ శిక్షకుడు.

10. ఇన్‌ఫర్‌మేషన్: రేసుల్లో పాల్గొనే గుర్రాల యజమానులూ, అశ్వ శిక్షకులూ, జాకీలూ, తదితర సిబ్బందీ ఫలానా గుర్రం గెలుస్తుందనే విషయాన్ని చెప్పగలరనే నమ్మకంతో, వాళ్ళ చుట్టూ తిరిగి తెలుసుకొని వొచ్చే గాలికబురు—ఇన్‌ఫర్‌మేషన్ అనబడుతుంది.

11. బోర్డ్: రేసులో ఎన్ని గుర్రాలు పాల్గొన్నప్పటికీ మొదటి నాలుగు స్థానాలనూ ఆక్రమించగలిగిన వాటి నెంబర్లే బోర్డుమీద వేస్తారు. 'బోర్డులో కూడా లేదు' అంటే మొదటి నాలుగింటా లేదు; ఆ తరువాత అది ఎక్కడున్నా ఒకటే; ఇప్పట్లో అది గెలుస్తుందనే ఆశ అనవసరమన్నమాట!

"ఇన్‌ఫర్మేషన్‌వల్ల లాభం లేదు. మీ థియరిస్టులు[12] లెక్కలుకట్టి తేల్చండి!" అన్నాను.

"అదీ లాభంలేదని తేలిపోయింది సార్!" అన్నాడు వెంకటేశ్వరరావు.

"అసలు రేసులే లాభంలేదనే స్వల్పవిషయం ఇప్పటికీ మీ బుర్రలకు యెక్కలేదు కదా!" అని వారాన్ని వెలిబుచ్చాను.

"ఇదే చివరిసారి అని వాగ్దానం చేస్తున్నాంసార్! మీ కాళ్ళు పట్టుకుంటాం. ఆ ట్రైనర్ జాక్సన్‌ని ఆశ్రయించి ఇన్‌ఫర్మేషన్ కొట్టుకురండి. మీరు మానుకుంటే [illegible]నె-మేమైనా ఈ ఊబిలోంచి బైటపడతాం" అన్నాడు పింగు.

"ఊబిలో పడ్డాక-బయటపడదామని గుంజుకున్నకొద్దీ కూరుకుపోవటమే జరుగుతుంది!" అన్నాను.

"నిజమే అనుకోండి. ఏదైనా బలమైన గుర్రాన్నో ఆశ్రయించి తాడుమేపి లాగిస్తే బైటపడతామని [illegible]" అన్నాడు ప్రసాద్.

కాదు కూడదంటే వీళ్ళు వదిలేట్లు కనిపించలేదు. ఈ నడిరోడ్డుమీద చలిలో కాళ్ళుకూడా పట్టుకుంటారేమోననే భయం వేసింది.

"సరే! ఇదే చివరిసారి నేను చెప్పటం. ఆ జాక్సన్‌గాడి మొహం కూడా చూడ దలచలేదు. ఈసారికి మాత్రం వాడి దగ్గిరికి వెళ్ళి వస్తాను. ఇకముందుమాత్రం నన్ను వేధించవద్దు!"

"కృతజ్ఞులం!" అన్నారు ముగ్గురూ ఒకేసారి.

"ఆదివారం ఉదయం పదింటికి మా ఇంటికి రండి!"

అప్పటికి ఆ సమావేశం పూర్తయింది.

## 2

వీళ్ళకు ఎలాగైనా బుద్ధిచెప్పాలనే నిశ్చయానికి వచ్చాను. జాక్సన్‌గాడు కాదుకదా—బ్రహ్మ పుడిచ్చిన ఇన్‌ఫర్మేషన్‌మీద కూడా నాకు నమ్మకంలేదు. అందువల్ల ఒక డార్క్ ఫ్లూక్[13]—దివాళా ఆ ట్రైనరూ, గుర్రపు యజమానీ, చివరకి జాకీకికూడా నమ్మకం లేనిదాన్ని ఏరి—ఇదే జాక్సన్ ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ అని చెబుదామనుకున్నాను.

ఇందువల్ల రెండు ఉపయోగాలున్నవి. మొదటిది: అది ఎలాగూ రాదు కనుక వీళ్ళజేబుల్ని అంటపోస్తుంది. ఒళ్ళంతా కాలటంతో శాశ్వతంగా, లేదా, కనీసం మరో సంవత్సరందాకా నన్నా వీళ్ళు కోలుకోరు. రెండోది జాక్సన్‌గాడి ఇన్‌ఫర్మేషన్‌మీద వీళ్ళకు పూర్తిగా నమ్మకంపోతుంది; కనుక నన్ను మరి వేధించరు.

ఆదివారం నాటికి యీ బ్రహ్మాస్త్రాన్ని వీళ్ళకోసం సిద్ధంగా వుంచాను.

పదింటికి వస్తామన్నవాళ్ళు తొమ్మిదిన్నరకే ఊడిపడ్డారు.

సోదిపెంచటం అనవసరమనుకున్నాను. వాదోపవాదాలు జరుగుతే నాక్కూడా రేసుకు వెళ్ళాలనిపిస్తుందనే భయంకూడా పీడిస్తోంది. అందుకని "మూడో రేసులో ఐదో నెంబరు" అన్నాను.

ముగ్గురూ ఆతృతగా భగవద్గీతలు[14] విప్పారు. ఒకేసారి పెదవులు విరిచారు!

"జాక్సన్ ఇదే చెప్పాడా సార్!" అన్నాడు పింగ్ అనుమానం ఉట్టిపడేట్లు.

"అతను చెప్పింది అదేమరి!" అన్నాను.

"స్ట్రాంగ్‌గా చెప్పాడా సార్?" అన్నాడు వెంకటేశ్వరరావు.

"ఇదివరకు ఎప్పుడూ బోర్డుకూడా టచ్‌చేయలేదు!" అన్నాడు ప్రసాద్.

"ఆరు ఫర్లాంగులకే పిత్తుకుంటోంది. ఇప్పుడు ఏడు ఫర్లాంగుల రేసు!" అన్నాడు వెంకటేశ్వరరావు.

"అందులోనూ అప్రెంటీస్ జాకీ[15] డేవిడ్‌గాడు ఎక్కేది!" అన్నాడు పింగు.

ఎలాగైనా వీళ్ళను నమ్మించవలసిన బాధ్యత నామీద పడింది?

"అప్రెంటీస్ కనుకనే మరీ ఛాన్స్! వాడికి ఏడు పౌనులు ఎలవెన్స్ ఉన్నదనే సంగతి మరిచిపోతున్నారు!" అన్నాను.

---

12. థియరిస్ట్: గుర్రంమీది బరువూ, అది పరుగెత్తవలసిన దూరాన్నిబట్టీ, అంతకు క్రితం అది పరుగెత్తిన వివరాలను బట్టీ, ఇప్పుడు ఎంత వ్యవధిలో రాగలదో అంచనాలు వేసి, ఏది గెలిచేందుకు అవకాశమున్నదో నిర్ణయిస్తారు; ఈ లెక్కలు కట్టేవాణ్ణి థియరిస్టు (సిద్ధాంతి!) అంటారు.

13. డార్క్‌ఫ్లూక్: ఎవ్వరూ యెట్టి పరిస్థితుల్లోనూ తలచని గుర్రం. అదే వచ్చిపడితే, దానిమీద కాచినవాడికి ఒకటికి నూరురెట్లదాకా వస్తుంది. అలాటి దాన్ని 'డార్క్ ఫ్లూక్' అంటారు. ఎవరి కంటికీ కనిపించకుండా చీకట్లో నక్కిదాక్కున్న అదృష్టదేవత అన్నమాట!

14. భగవద్గీత: రేసు పుస్తకం. దీంట్లో అన్ని వివరాలూ ఉంటవి. ఒకో గుర్రం ఆదివరకు యెన్ని రేసుల్లో పాల్గొన్నదీ, ఏయే బరువుల్తో పరుగెత్తిందీ, ఏ స్థానంలో గమ్యస్థానాన్ని జేరిందీ, ఒకవేళ రేసు గెలిచివుంటే యెంతకాలంలో ఆ దూరం పరుగెత్తిందీ, ఎవరు ఎక్కిందీ, మొదలైనవేగాక, దాని తల్లిదండ్రులూ, వంశపారంపర్యతా, వయస్సూ, యెంత ఖరీదుకు కొనబడిందీ మొదలైన వివరాలు కూడా ఉంటవి. ఈ చరిత్రకు తోడు, ఇప్పుడు యెంత బరువుతో, యెంత దూరం యెవరు ఎక్కగా పరుగెత్తుతోందీ, ఆ రౌతు ధరించే దుస్తుల రంగులూ, రేసుకు బయలుదేరేప్పుడు ఏ స్థానంలో నిలబడుతుందీ (డ్రా నెంబర్), ఆ గుర్రంమీద ఉండే నెంబర్ (కార్డ్ నెంబర్) ఏమిటి, గుర్రం యజమానులెవరు, అశ్వశిక్షకు డెవడు మొదలైన వివరాలన్నీ ఇవ్వబడే పుస్తకం.

15. అప్రెంటీస్ జాకీ: రౌతుగా (జాకీగా) గుర్తించబడే ముందు అప్రెంటిస్‌గా ఉండాలి. ఇలాటి వాడికి కొరడా యివ్వరు. ఐతే ఆ గుర్రం మోయవలసిన బరువులో 7 పౌనులు తగ్గిస్తారు. దీన్ని ఎలవెన్స్ అంటారు. కొన్ని రేసుల్లో గెలిచాక ఫుల్‌జాకీగా లైసెన్స్ ఇస్తారు.

"ఈ లక్కీ క్వీన్ మొన్ననే స్టడ్ [6] నుంచి వచ్చింది. ఇదేం పరుగెత్తుతుంది సార్!" అన్నాడు ప్రసాద్.

"దానికీ నాలుగు కాళ్ళూ ఉన్నాయ్. కూప్[17] చేస్తారను కుంటాను. ఎవ్వరూ ముట్టుకోకుండా ఉ దేందుకే డేవిడ్‌గాణ్ణి ఎక్కిస్తున్నారు! ఇది యెలా పరుగెత్తినా ఏ గతావి సరిగ్గా పరుగెత్త కుండా వుంచేసరి!" అన్నాను.

ముగ్గురూ ఒకేసారి నిట్టూర్చారు.

"రేసింగ్ హిస్టరీలో ఐదో నెంబరు ఉన్న గుర్రం అనేక సార్లు అప్‌సెట్[18] చేసింది" అన్నాను.

"నిజమే ననుకోండి....కాని ఈ లక్కీ క్వీన్!" అన్నాడు సింగ్ నీళ్ళు నములుతూ.

"దీంతోనే తేలాలి మీ లక్!"

"మీరు రారా?" అన్నాడు ప్రసాద్.

"ఉహుఁ" అన్నాను.

"మీరూ రండి సార్!....ఇంతకన్న ఛాన్స్ యీ జన్మలో దొరకదు" అన్నాడు వెంకటేశ్వరరావు ప్రోద్ధేయపూర్వకంగా— తమకు తోడుగా నేను కూడా మునుగుతే వీళ్ళకూ కొంత తృప్తి.

"నాకొద్దు యీ రేసులు!"

"కీలుగాడి ఇన్‌ఫర్‌మేషన్ ఏమిటీ?" అన్నాడు సింగు.

"నేను కనుక్కోలేదు. మూడువారాల క్రితం కీలుగాడిచ్చిన ఇన్‌ఫర్‌మేషన్‌తోనేగా మన కీళ్ళన్నీ కదిలిపోయింది!" అన్నాడు ప్రసాద్.

"ఇంతకూ యీ లక్కీ క్వీన్‌కు అడ్స్[9] ఎలా ఉంటయ్యో?"

"ఒకటికి యాభై తక్కువ వుండవు! అన్నాడు సింగు.

"అందుకే నాకు మరీ నమ్మకంలేకుండా వుంది!" అన్నాడు వెంకటేశ్వరరావు.

"ఒకటికి యాభైలో వున్న గుర్రం ఎన్నడూ గెలవలేదా?" అన్నాను.

"ఒకటికి నూరు ఇచ్చింది కూడా గెలిచింది!" అన్నాడు సింగు.

"అబ్బాయిలూ! మీకు నమ్మకముంటే ఆడండి! లేకపోతే మానెయ్యండి!" అన్నాను.

రేసింగ్ వాల్యూములు కూడా తిరగేసి సీరియస్‌గా చూశారు. లక్కీ క్వీన్ విషయంలో నమ్మకం కుదిరే విషయం ఒక్కటీలేదు.

"ఇదేవస్తే రేస్‌కోర్స్[20] అంతా కొన్ని క్షణాలపాటు నిశ్చలమైపోతుంది!"

"నలుగురైదుగురన్నా మూర్ఛపోతారు!"

"మనం ముగ్గురమే డాన్స్ చేస్తాం!"

"బుక్కీల[21] దగ్గిర మనం ముగ్గురమే ఉంటాం!"

"వాళ్ళసలు మనకోసం ఎదురుచూస్తూ ఉంటారు!"

"మనం ఒక గోనెసంచీ తీసుకొని వెళ్ళాలి!"

వీళ్ళు ఈ గుర్రంమీద ఆడి, అది వాస్తే ఏం జరుగుతుందో అనుభవపూర్వకంగా కళ్ళకు కట్టినట్లు చెప్పారు.

"సార్ దానికి స్టార్టింగ్ ట్రబుల్[22] కూడాను!" అన్నాడు సింగు.

"అవునండోయ్! రెండేళ్ళక్రితం ఏడు బౌటింగులలోనూ[23] మూడుసార్లు స్టార్టింగ్ గేట్[24] దగ్గిర ప్లాంట్[25] ఐంది!" అన్నాడు వెంకటేశ్వరరావు.

"ఏమైనాసరే జాక్‌సన్ ఇన్‌ఫర్మేషనూ, గురువుగారి ఆశీర్వాద

---

16. స్టడ్: గుర్రాన్ని పోర్లించి, దానికి కాన్పు అయేవరకూ ఉంచే స్థలం. స్టడ్ నుంచి వచ్చిందంటే పురుడు పోసుకొని దిగిందన్న మాట. అలాటి గుర్రం కాన్పులో కొంత శక్తిని కోల్పోయి ఉంటుంది కనుక, సరిగా పరుగెత్తలేదనే అభిప్రాయం ఉన్నది.

17. కూప్: గుర్రాల యజమానులూ, జాకీలూ, అశ్వశిక్షకులూ కలిసి కుట్రచేసి యెవ్వరూ ఊహించని గుర్రాన్ని గెలిపించటం; చాటుగా దానిమీద ఆడుకొని డబ్బు సంపాదిస్తారని అంటారు.

18. అప్‌సెట్: ఎవ్వరూ ముట్టని గుర్రం గెలిచేప్పటికి జనం తలక్రిందులవుతారు! రేసు కూడా తలక్రిందులైనదని సూచించే పదం.

19. అడ్స్: ఏ గుర్రానికి ఎన్ని రెట్లు వస్తుందో సూచించే సంఖ్య.

20. రేస్‌కోర్స్: గుర్రాలు పరుగెత్తేందుకు కేటాయించ బడిన స్థలం; 'రేస్‌కోర్స్' అనే పదంలో రేసులాడే మొత్తం స్థలం అని కూడా భావం.

21. బుక్కీలు: రేస్‌లు నడిపే క్లబ్ వాళ్ళ దగ్గిరా గుర్రాల మీద కాయవచ్చు; వాళ్ళదగ్గిర కాస్తే, వసూలైన మొత్తంలో పన్నులూ, వాళ్ళ లాభాలు తీసేసి మిగతాదే పంచుతారు. అలా కాకుండా 'ఈ గుర్రానికి యింత యిస్తాను – ఆడండి' అనేవాళ్ళు బుక్కీలు. వీళ్ళూ రేస్‌కోర్స్‌లోనే కిళ్ళీ అంగళ్ళల్లే కట్టబడిన బడ్డీలలో వుండి, బోర్డుమీద అంకెలు వేస్తూ జూదరులు కాచేది తీసుకుంటూంటారు. వీళ్ళదగ్గిర ఆడే మొత్తానికి ఎన్ని రెట్లు వస్తుందో ఖచ్చితంగా చెప్పవచ్చు. ఎంత కట్టిందీ, ఆ గుర్రం గెలుస్తే తాను ఎంత యిచ్చేదీ, తన పేరు అచ్చువేసిన కార్డుమీద రాసి యిస్తాడు బుక్కీ. ఐతే బుక్కీ దగ్గిర కనీసం రూ. 40 కాయాలి.

22. స్టార్టింగ్ ట్రబుల్: రేసుల్లో పాల్గొనే గుర్రాలు వరసాగ్గా నిలబడ్డాక, రేసు ఆరంభించే సూచన జరుగుతుంది. ఒక్కసారిగా అన్ని గుర్రాలూ కదులుతవి. ఆ కదలటంలో ఆలస్య మైతే రేసులో గెలవటం కష్టం. మిగతావి బయలుదేరినా, మెల్లిగా పరాకుగా ఉండే గుర్రం బయలుదేరదు. ఇలాటి గుర్రానికి 'స్టార్టింగ్ ట్రబుల్' ఉన్నదంటారు.

23. బౌటింగ్: ఒకోసారి రేసులో పాల్గొనటం ఒకో బౌటింగ్ అనబడుతుంది.

24. స్టార్టింగ్ గేట్: రేసులో పాల్గొనే గుర్రాలు బయలు దేరే స్థలం.

25. ప్లాంట్: నేలకు పాతేసినట్లు కదలకపోవటం.

బలంవల్ల ఇదే గెలవాలి—నా సాయిఁ గా!" అని ప్రసాద్ గుడ్లు తేలేశాడు.

"ఇది ట్రిబుల్[26] ఫస్ట్‌లెగ్‌ వున్నదిసార్! ఫస్ట్‌లెగ్‌కు దీన్ని సర్టెనిటీ[27] చేసి-సెకండ్ అండ్ థర్డ్‌లెగ్స్ కమ్మెదాం[28]" అన్నాడు సింగు.

"అంతేకాదు-యీ రేసులో లక్కీ- క్వీన్ విన్‌పెట్టి పై నుంచి కిందిదాకా ఫోర్‌కాస్‌లు[29] కమ్మాలి!' అన్నాడు వెంకటేశ్వరరావు.

అమ్మయ్యా! ఇప్పటికి విషయం వీళ్లకు తలకెక్కింది. ఉన్న దంతా యీ దెబ్బతో ఊడ్చిపెట్టుకపోయికే ఇకనన్నా బాగుపడతారు! ముగ్గురికీ సరిపడేటంత గొయ్యి తీసుకొన్నారు. వీళ్ల సమాధులు ఏకసమాధిగా రేస్‌కోర్స్‌లోనే యీనాటికి నిశ్చయంగా నిర్మించబడు తుంది! వాకూ మనశ్శాంతి ఏర్పడే శుభసమయం వస్తోంది! ధన్యోస్మి!

"ఈ లక్కీ- క్వీన్‌కు ఆహారం వెతకండి!" అని హెచ్చరించారు సింగ్.

"గురువుగారు మనం తరించే ఇన్‌ఫర్‌మేషన్ ఎలాగూ తీసుకొస్తారనే నమ్మకంతోనే ఇంట్లో భార్యతో పెద్ద పోట్లాటకైనా ఓర్చి నిన్న సాయంత్రమే దాని మెడలోని గొలుసు తాకట్టుపెట్టి రెండొందలు తీసుకొచ్చాను. సోమవారం ఉదయమే తాకట్టు విడిపించి దాని గొలుసు దాని మొహాన పారేస్తాను" అన్నాడు ప్రసాద్.

"ఎప్పుడో చచ్చిన మా అత్తకు ప్రాణంమీదికి వచ్చిందని నిన్ననే ఆఫీసులో నెల జీతమూ, మరో నెల యెడ్వాన్సూ తీసుకున్నాను—నేనూ రెండొందలు దాకా వేస్తాను" అన్నాడు వెంకటేశ్వరరావు.

"ప్రస్తుతం నేను మాలిష్‌ను మాత్రమే భరించే స్థితిలో ఉన్నాను. అంటే వంద! ఐతే నా మిత్రులైన మీతోపాటే మునగట మంటే నాకు ఆనందం! మరో రెండు గంటల వ్యవధి ఉన్నది కనుక ఊరిమీదపడి మరోవంద పట్టుకొచ్చి లక్కీ- క్వీన్‌కు దాణాయే వేస్తాను!" అన్నాడు సింగ్ శపథంచేసే ధోరణిలో.

"శుభం-విష్ యూ గుడ్‌లక్!"

"గుడ్‌లక్ టు లక్కీ- క్వీన్!"

ముగ్గురూ హఠాత్తుగా, హడావిడిగా లేచారు. వీళ్ళ మనసుకు నేను చెప్పింది వొదలని బంకల్లే పట్టింది. పొరపాటున మరో గుర్రం జోలికి పోకుండా చివరి హెచ్చరికలు చేశాను.

"ఇంకెవరు ఏంచెప్పినా వినకండి! మూడోరేసు దాకా బిగ పట్టుకుని వుండి-అప్పుడు విజృంభించండి!"

"అంతే! అంతే! ఈ దెబ్బతో అటో ఇటో తేలిపోవాలి!" అన్నాడు సింగు.

అందరూ అదే ధోరణిలో తలలు ఎగరేస్తూ, హుషారుగా దారితీశారు.

## 3

హేమాహేమీల్లాటి త్రిమూర్తులను దారి తప్పించినందుకు నన్ను నేనే అభినందించుకున్నాను. ముగ్గురూ మూడు జతల చేతుల్నీ కాల్చుకుని సాయంత్రానికి వస్తారు; లేదా ఆ నీరసంతో మరి కదల్లేక రేపు ఉదయమేవచ్చి-జాక్సన్‌గాణ్నీ, డేవిడ్‌గాణ్నీ, లక్కీ- క్వీన్నూ, చివరకు నన్నుకూడా దుమ్మెత్తిపోస్తారు. ఈసారితో రేసులకి స్వస్తి చెప్పి బాగుపడతారు. కీడు తలపెట్టినా, దాని ఫలితం మేలే జరుగుతుంది కనుక నిజంగా ఒక గొప్ప మంచిపని చేసినందుకు నేను గర్వపడాల్సివుంది.

మధ్యాహ్నం భోజనంచేసి పడుకున్నాను. ధ్యాసంతా రేసుల మీదనే ఉన్నది. మనస్సు అదే లాగుతోంది. ఈపాటికి మొదటి రేసు తాలూకు గుర్రాలమీద రంగురంగుల దుస్తులు ధరించిన జాకీలు స్టార్టింగ్ గేట్ వైపు వెళ్తూ ఉంటారనీ—ఈపాటికి రేస్ అయిపోయి రిజల్ట్స్ వేస్తారనీ-ఈవిధంగా ఊహించుకుంటున్నాను. ఏమైనా ఈనాడు వెళ్ళకపోవటమంటే త్రిమూర్తులకోసం నేను తవ్విన ఏక సమాధిలోకి తెలిసివుండీ నేను జారబడకుండటమే కదా!

కాస్త నిద్రపట్టింది. సాయంత్రం నాలుగింటిదాకా బద్ధకంగా ఉంది. ఆ తరువాత స్నానంచేసి టిఫిన్ ఆరగించాను. మొత్తంమీద ఐదున్నరకు యెటన్నా వెళ్దామా అని ఆలోచిస్తున్నాను. ఈపాటికి చివరి రేస్‌కూడా ఐపోయి ఉంటుంది. త్రిమూర్తులు కడుపుమంటతో నామీదికి దాడికి వచ్చిపడతారేమో? ఎందుకైనా మంచిది బైటపడదా మనే ధోరణిలో ఉన్నాను.

రోడ్డుమీద అడుగుపెడుతున్నానో లేదో ఒక పెద్ద టాక్సీ వచ్చి ఆగింది; అది ఆగుతూండగానే "గురూ!....గురూ!" అన్న కేకలు వినిపించినవి. ఉన్నదంతా వొదిలించుకుని నావీపు తాషా మరాబా చేసేందుకు ఆలస్యంకాకుండా పెద్ద టాక్సీ వేసుకొనే ఈ

---

26. ట్రిబుల్: రోజుకు మొత్తం ఏ ఏడు రేసులో వుంటే వాటిల్లో రేసు నడిపేవాళ్ళు మూడు రేసుల్ని ఎన్నుతారు; ఇవి ఎక్కువ గుర్రాలు పాల్గొనే రేసులూ, గెలిచినవాటికి పెద్ద మొత్తాలూ, లేదా కప్పులూ యిచ్చే రేసులూ ఐవుంటవి. ఈ మూడు రేసుల్లోనూ గెలిచే గుర్రాలను ఎన్నుకొని ఆయా నెంబర్లతో టికెట్టు కొనుక్కోవాలి. ఈ మూడు రేసుల్నీ మూడు 'లెగ్'లు అంటారు; ఫస్ట్ లెగ్ అంటే యీ మూడింటా జరిగే మొదటి రేస్ అన్నమాట. మూడ్ లెగ్స్‌లోనూ ఎన్నికచేసిన గుర్రాలు గెలుస్తేనే డబ్బు; ఏది పోయినా టిక్కెట్ చిరిగిపోయినట్లే!

27. సర్టెనిటీ: నిశ్చయం చేయటం.

28. లెగ్స్ కమ్మటం: ఒక లెగ్‌లో ఒకే గుర్రాన్ని వుంచి, మిగతా రెండు లెగ్స్‌లోనూ వున్నవన్నీ వుంచెయ్యటం. ఇందువల్ల మొదటి లెగ్‌లోని గుర్రం గెలిచిందా, ట్రిబుల్ పాసైనట్లే భావించవొచ్చు. ఎందుకంటే మిగతా రెండు లెగ్స్‌లోనూ ఉన్న గుర్రాలన్నిటిమీదా టిక్కెట్టు ఉండనే ఉన్నవి కనుక.

29. ఫోర్‌కాస్ట్: ఒకే రేసులో ఒకటి, రెండుగా వొచ్చే గుర్రాల సంఖ్యను చెప్పటం. ఆ వరుసక్రమములోనే అవి వొస్తే, డబ్బిస్తారు. దీన్ని 'ఫోర్‌కాస్ట్' అంటారు. మొదటగా వొచ్చేదాన్ని ఎన్నుకొని, ఆ రేసులో పరుగెత్తే మిగతా అన్నిటినీ రెండోదిగా వరుసక్రమంలో టిక్కెట్ కొంటే, మొదటిది గెలుస్తే ఫోర్‌కాస్ట్‌ను తప్పక డబ్బు వొస్తుంది. ఎందుకంటే ఏది రెండోదిగా వొచ్చినా టిక్కెట్ పాస్ ఐనట్లే కదా!

త్రిమూర్తులు దిగారా? మొహాలు చూస్తే క కళ్ళాడుతున్నవి. పొర పాటున లక్కీ క్వీన్ గెలిచిందా?

నా ఊహాలు అంతంకాకుండానే ుగ్గురూ ఒక్కసారిగా టాక్సీలోంచి దూకారు.

"లక్కీ క్వీన్ ముంచేసింది సార్!" అని అరిచాడు పింగ్.

ముంచక వీళ్ళని తేలుస్తుందని నేన అనుకున్నానా! బాగా ముంచుతే మరి ఈ రేసుల జోలికి పోరుక నని నా ఆశ ఫలించి నందుకు నన్ను నేను అభినందించుకుంటున్నా ు.

"స్టార్ట్ యెత్తుకోలేదా?" అన్నాను ా సంతోషాన్ని కప్పి పుచ్చుతూ, వీళ్ళకు సానుభూతి చూపే ధోర లో.

"ముంచింది మమ్మకాదు-రేస్‌కోర్స్ !" అన్నాడు ప్రసాద్. ఆ తరువాత ముగ్గురూ ఒక గుంపుగా స సరి నాదగ్గిరిగా వచ్చి నన్ను పైకి ఎత్తారు. అక్కణ్ణుంచి వొదిలేస్తే మోనని భయపడ్డాను. మెల్లిగా కింది కిదించి కావిలించుకున్నారు.

"ఈ దెబ్బతో మా దరిద్రం వొదిలిం ."

"రేసుల్లో తరించాం!"

"భలే ఇన్‌ఫర్‌మేషన్!"

"ఏమైందీ?" అన్నాను వొణుకుపుట్టిన ంఠస్వరంతో.

"లక్కీ క్వీన్ రెండు లెంక్తుల్లో[30] ిచింది. ఉన్నదంతా ఊడ్చి దానిమీదనేపెట్టి ఏమౌతుందోనని ః రినామస్మరణ చేస్తూ ఒకళ్ళను ఒకళ్ళు పట్టుకొని, బిగపట్టుకొని చ ాము. ఉేపులు[31] లేపగానే ముందుకు ఉరికింది....ఏమి గాలప్! గడగ్! గడగ్! మని దూసుకొని వొస్తూంటే-ఆ స్పీడుకు దేవిడ్ ు కింద పడిపోతా దేమోనని భయం. వెనుకనుంచి గుంపులు ంపులుగా వస్తూన్న గుర్రాలు గడగడా పరుగులెత్తుతూ దీన్ని సుకుపోతాయేమోనని దిగులూ వేసింది....'లక్కీ క్వీన్! లక్కీ క్వీన్' అని ముగ్గురమూ ఒకటే అరుపులు. చుట్టూ ఉన్నవాళ్ళు మావై కొరకొరా చూడటం ....ఏమైతేనేం లక్కీ క్వీన్ క్లియర్‌గా విన్‌చే క-ఏం ఆడాం! ఏం పాడాం! రేస్‌కోర్స్ అంతా మంత్రముగ్ధవలె ్చలమై ఉండి మా ఆటపాటల్ని పరికించటం మినహా ఏమీ ే ుులేక పోయిందను కోండి!"

నా గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతూన్నవి

"ఎంత ఇచ్చారూ?" అన్నాను నీరసపై ు కంఠస్వరంతో.

"యాభై లు!....ఆ తర్వాత మరో బు - అరవై లు అంటే అక్కడా, ఒక వంద ఆడాం! మొత్తం ఫో ాస్టులు బొత్తి!.... ఫోర్‌కాస్ట్ తొమ్మిదివేల నాలుగొందల డభై ఆరు ట్రిబుల్‌పాస్!.... ముపై రెండువేలు! తలా పదిహేడువేలూ పుంజుకున్నాం! వేటికి రేసుల్లో ధన్యులమయ్యాం! మీ ఆశీర్వాదబలం!"

నేను నిలబడిన భూమి కుంగిపోతూన్నట్లుంది.

"మీరు రాకపోవటమే విచారం!"

ఏ ముహూర్తాన వీళ్ళ కీ వెధవ ఇన్‌ఫర్‌మెషన్ చెప్పానో అని నా బాధ! చూస్తూ చూస్తూ పదిహేడువేలు పోగొట్టుకోవడమే కాదు—అనవసరంగా యీ త్రిమూర్తుల్ని ఐశ్వర్యవంతుల్ని చేశాను! ఇంత మనోక్షోభ జీవితంలో ఎప్పుడూ అనుభవించలేదు!

"ముందు మీ కిప్పుడో పెద్ద పార్టీ చేయాలి!"

నేను అచేతనుణ్ణిగా ఉన్నా వాళ్ళా ముగ్గురూ నన్నుపట్టి టాక్సీలో కూలేశారు. ఆ తరువాత మౌంట్‌రోడ్‌లోని పెద్ద హోటల్లో పార్టీ. నన్ను ఇంటిదగ్గిర దింపి "ఆ జాక్సన్‌గాడికి మూడువేలూ ఇవ్వండి—" అని తలా వెయ్యా నా మొహాన పారేశారు. జాక్‌సన్ పేరిట నాకు దక్కింది ఇంతేననుకున్నాను.

ఎంత దురదృష్టం! ఆశించిందివేరూ-అనుభవించేది వేరూను! నెట్ లాస్ పధ్నాలుగువేలు!

"ఇది యిచ్చి ప్రతివారమూ మనకు సరైన ఇన్‌ఫర్‌మేషన్ ఇమ్మనండి. మనం ెలలు చెల్లిస్తాం!" అన్నాడు వెంకటేశ్వరరావు ధీమాగా!

"సరే-మేము వస్తాం, సార్!" అని అందరూ సెలవు తీసుకొన్నారు.

జాక్సన్ కాదుగదా వాడి బాబుకూడా యివ్వలేని ఇన్‌ఫర్‌మేషన్ యిచ్చాను. ఇలాటిది మళ్ళీ ఈ జీవితంలో దొరుకుతుందనుకోను. త్రిమూర్తుల్లాగే నేనుకూడా ప్రతివారమూ రేస్‌లకు వెళ్ళి, ఓర్పుతో గుర్రాలను పోషిస్తూవుంటే యీ జన్మ చాలించేలోపున ఎప్పుడో నాకూ ఒక ఛాన్సు తగులుతుంది. ఎప్పుడో, ఎట్లాగో నాకే తెలియదు.

మళ్ళీ మామూలుగా రేసులకు వెళ్ళటం సాగించాం. త్రిమూర్తులు గెలుచుకున్నదంతా కక్కారు. నాకూ చిలుము వదులుతూనేవున్నది. అలాంటి చమ్కీఛాన్స్ మళ్ళీ రాలేదు.

"ఇప్పుడు జాక్‌సన్ ఇన్‌ఫర్‌మేషన్ అంత బాగుండటం లేదు!" అని ఒకరూ—

"గురువుగారు ాస్త ఓపిక చేసుకోకపోతే యీ ఊబిలోంచి మనం బైటపడం!" అని మరొకరూ—

"లక్కీ క్వీన్ తోనే మన లక్కంతా ఐపోయినట్లుంది!" అని ఇంకోరూను!

ఇప్పుడు అరునెలలు రేసుల్లో పోవటమూ, మరో ఆరునెలలు పోకపోవటమూను—ంటే ఈ ఆరునెలలూ రేసులుండకపోవటమే కారణం! అప్పులు చేసో, అర్థించో, పిండో ఏదో విధంగా మరో పంచవర్షప్రణాళిక నడుపుతూనే వున్నాం!

నలుగురూ ఊబిలో కూరుకొనిపోయ్యాం! ఈ సారి ఎంత బలమైన గుర్రమైనా మమ్మ పైకి లాగలేదు. ఇనుప గొలుసులు వేసి ఏనుగులూ, తిమింగలాలూ లాగుతే తప్ప లాభంలేదు. వాటి రాకకోసం ఎదురు చూస్తూ ఇలాగే ఊబిలోకి—కిందికి, యింకా కిందికి దిగబడిపోతున్నాం!

□□

---

30. లెంక్త్: గెలిచిన గుర్రానికీ, దా వెనుక ఉన్న గుర్రానికీ మధ్య ఉండే దూరం 'లెంక్తు'ల్లో చెపుతారు. ఒక లెంక్తు అంటే ఒక గుర్రపు అంగ అన్నమాట.

31. ఉేపులు: రేసు ఆరంభమయే చోట ్బన్లు కట్టి ఉంచుతారు; గుర్రాలు కాస్త పైనుంచి పరుగె కొస్తుంటే అన్నీ దాదాపు సరిసమానంగా ఉన్నవని తోచగానే ఆ టేపుల్ని పైకి లేపుతారు; అప్పుడు గుర్రాలు పరుగెత్తుకొని ర చ్చన్నమాట.